## గ్రంథాలయంలో మూడో రోజు వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి శాఖ గ్రంథాలయంలో మూడవ రోజు బుధవారం వేసవి శిక్షణ శిబిరం ఉత్సాహంగా సాగింది. గ్రంథాలయ అధికారిని బి సూర్యకళ ఆధ్వర్యంలో కొనసాగిన శిబిరంలో 25 మంది విద్యార్థులు పాల్గొని కథలు చదవడం, రాయడం, చెప్పడం, అనంతరం మాస్ రీడింగ్ చేసారు. విశ్రాంత ఉపాధ్యాయులు జానకిరామ్ విద్యార్థులకు ఉపాయం అనే నీతి కథను చెప్పారు. అభివృద్ధి కమిటీ సభ్యురాలు బి.లక్ష్మీ తేజ విద్యార్థులచేత యోగా, మెడిటేషన్ చేయించి, ఆసనాలు వేయించారు.

# మహిళలు పాలకులుగా ఉన్న దేశాల్లో మానవ అభివృద్ధి అధికం

**- ఆచార్య కెఎస్.చలం.**

**- నవ జీవన వైతాళికులు పుస్తక ఆవిష్కరణ**

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : మహిళలు అధికారంలో ఉన్న దేశాలలో మానవాభివృద్ధి సూచిక ఇతర దేశాల కంటే పైనే ఉందని యుపిఎస్సి పూర్వ చైర్మన్ ఆచార్య కె.ఎస్.చలం తెలిపారు. దీన్నిబట్టి పాలకులుగా పురుషులు కంటే మహిళలు బాగా రాణిస్తున్నారని అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, శాంతి వసంతాలు రచయిత్రి రాజమ్ కృష్ణన్ రచించిన "నవ జీవన వైతాళికులు" పుస్తకావిష్కరణ సభ విశాఖ పౌర గ్రంథాల యంలో జరిగింది. ముఖ్య అతిథి ఆచార్య కె.ఎస్.చలం పుస్తకావిష్కరణ చేసారు .అనంతరం ఆయన ప్రసంగిస్తూ సోషలిస్ట్ దేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారన్నారు. మార్క్సిజం స్త్రీ,పురుష సమానత్వం అని ప్రవచించడమే కాకుండా కచ్చితంగా పాటిస్తున్నారు అన్నారు. 1980 దశకంలో కమ్యూనిస్టు దేశంగా పోలాండ్ ఉన్నప్పుడు ఆ దేశంలో చదువుకునేందుకు వెళ్ళిన సమయంలో అక్కడ స్త్రీ ,పురుషులు ఒకే హాస్టల్ ఉండేదని గుర్తు చేశారు. దీనివల్ల మనకి తెలిసిందేంటంటే స్త్రీ పురుషుల్లో సమానత్వం అప్పటి నుంచే ఉండేదని అర్థమవుతుంది అన్నారు . మహిళలు పోరాడేది అస్తిత్వం కోసం కాదని వివక్షకు వ్యతిరేకంగానని గుర్తు చేశారు. పురుషుల ఎదుగుదల, వారి విజయాల్లో ఇద్దరు మహిళలు పాత్ర ఉంటుందన్నారు వారు తల్లి భార్య అని తెలిపారు. బసు పోతన ఆహ్వానం పలికగా, సభాధ్యక్షులుగా ఉప్పల అప్పలరాజు స్వాగతోపన్యాసం చేసారు. ప్రముఖ సాహితీవేత్త నాటకకర్త పొలిమేర శెట్టి ఫ్రాన్సిస్ శ్రీ శ్రీ జయభేరి కవితను వినిపించారు.అరసం 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యస్.హనుమంతరావు అరసం చరిత్రను వినిపించారు. పుస్తక రచయితకు అభినందనలు. ప్రముఖ విమర్శకులు ఆచార్య చందు సుబ్బారావు మాట్లాడుతూ కవితా శైలిని విశ్లేషించారు. పుస్తక సమీక్ష చేస్తూ డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ దివంగత రాజమ్మ కృష్ణన్ అనుభవాలు, అభిప్రాయాలుతో పాటు గొప్ప అంశాలు ఇందులో ఉన్నాయన్నారు. కె.సుధ అసిస్టెంట్ ప్రొఫెసర్, మాట్లాడుతూ,రాజమ్ కృష్ణన్ రష్యా లో విహరించి,తమ ఆలోచనలను పొందు పరిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల వేదిక కార్యకర్త పోలిశెట్టి రామకృష్ణ , ప్రముఖ కథారచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి.వి.సూర్యారావు, అడపా రామకృష్ణ అధ్యక్షులు విశాఖ రచయితల సంఘం ప్రముఖ రచ నీళ్ళయిత బండి సత్యనారాయణ కథారచయిత మేడా మస్తాన్ రెడ్డి,పద్యకవి సిహెచ్ చిన సూర్యనారాయణ, రాధారాణి, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులపై కఠిన చర్యలకు వైయస్ జగన్ డిమాండ్

### దంపతుల మృతుల బంధువులకు ఓదార్పు

విశాలాంధ్ర - పీఎం పాలెం : లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన భద్రత ఏర్పాట్లు నిర్లక్ష్యం వహించారని, గతంలో తిరపతి సంఘటన నేడు సింహాచలం సంఘటన ఇదే కోవలో కనిపిస్తుందని వైయస్ జగన్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం చందనోత్సవం గోడ కూలిన ఘటనలో మృతి చెందిన పిల్ల ఉమామహేశ్వరరావు, పిల్ల శైలజ దంపతుల మృతదేహాలకు నివాళులు అర్పించి బంధువులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం గోడ కట్టి మొదలు పెట్టారని, రెండు రోజుల క్రితం పూర్తి చేశారని, పది అడుగులు ఎత్తు, 70 అడుగులు వెడల్పు నిర్మాణం చేసిన ఎక్కడ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. కాంక్రీట్ గోడ నిర్మించవలసిన చోట ఇటుకులతో నిర్మించి టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడ్డారని అన్నారు.

చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనడానికి ఇదొక సంఘటన కనిపిస్తుందని అన్నారు. మంత్రుల పైన దేవస్థానం ముఖ్య అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. ఆయన వెంట శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు గుడివాడ అమర్నాథ్, వాసుపల్లి గణేష్ కుమార్, భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి వైసిపి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

**మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు**

విశాలాంధ్ర - పీఎంపాలెం : అప్పన్న చందనోత్సవంలో తీవ్ర అపశృత చోటుచేసుకుంది. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమా మహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హెూం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారు జామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రం పాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటీరియర్ డిజైనర్ సహా స్నేహితుడు మృతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంత ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు. దీంతో విశాఖ కేజీహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఎంత మంది ఓదార్చినా ఎవరి తరం కావడం లేదు. అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం వాసి. ప్రస్తుతం సీతమ్మదారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది కుంపట్ల మణికంత ఈశ్వర శేషారావు,పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజ రయ్యారు అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాద ఛాయలు అలుము కున్నాయి ఇక మృతుల కుటంబాలు కేజీహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రక టించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటా మని ఆందోళన చేపట్టారు.

## సీపీఐ 25వ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు**

విశాలాంధ్ర - పెందుర్తి : బడుగు బలహీనవర్గాలకు అండగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 25వ విశాఖ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం జీవీఎంసీ 97వ వార్డు బర్డన్ నగర్ కాలనీలో సిపిఐ జిల్లా మహాసభలకు చెందిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మే నెల 10,11 తేదీలలో నగరంలోని మురళి నగర్, ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 10న కంచరపాలెం నుండి ఓల్డ్ ఐటిఐ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జే.వి. సత్యనారాయణమూర్తి తదితర ప్రముఖులు పాల్గొని పార్టీ శ్రేణులకు పలు అంశాలపై మార్గ నిర్దేశం చేస్తారని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు నిర్దేశం చేస్తారన్నారు. ఎన్నికల హామీలు, పంచ గ్రామాల భూ సమస్య, కార్మికుల సమస్యలు, ధరల పెరుగుదలపై పోరాటాలకు సంబంధించిన అంశాలను సిపిఐ నేతలు ప్రకటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి మండల పార్టీ కార్యదర్శి ఎన్, అసిరి నాయుడు, నాయకులు రమణ, అన్నపూర్ణ, దుర్గారావు, అరుణ, పరశురాం, అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలం కొండపై గోడ కూలి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఘటనా స్థలంలో అలాగే కేజీహెచ్ వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారన్నారు. సహాయ చర్యలు వేగవంతం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామని వెల్లడించారు. గోడ ఇటీవల కాలంలో నిర్మించినదిగా అర్థమవుతుందని, భారీవర్షం వల్ల పడిపోయి నట్టుగా తెలుస్తుందన్నారు. నిర్దిష్ట కారణాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించిందని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి సింహాచలం కొండపై జరుగుతున్న నిర్మాణపు పనుల నాణ్యతను గంటా పరిశీలించారు. గోడ కూలిన ప్రాంతాన్ని చూశారు. స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం తదితరులు వెంట ఉన్నారు. అనంతరం కేజీహెచ్ దగ్గర మృతుల కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల్లో నలుగురు భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం, మధురవాడకు చెందిన వారన్న విషయం తెలిసిందే.

## కేజీహెచ్ మార్చురీనీ సందర్శించి మృతుల కుటుంబీకులను పరామర్శించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలం చందనోత్సవంలో క్యూ లైన్‌లో ఉన్న వారిపై గోడ కూలి మృతి చెందిన 8 మందిని కేజీహెచ్ మార్చురీలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు సిపిఎం ఫోర్ లీడర్ గంగారాం తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందడానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబీకులను మేయర్ పరామర్శించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంఘటన జరిగిన వెంటనే స్పందించి మంత్రులను, శాసనసభ్యులను, అధికారులను అప్రమతం చేసి సంఘటనా స్థలానికి పంపించారని తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకున్నామని, ముఖ్యమంత్రి స్పందించి చనిపోయిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం తో పాటు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు. సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు యధావిధిగా కొనసాగుతున్నాయని మేయర్ తెలిపారు. కొంతమంది నాయకులు కూటమి ప్రభుత్వపై విమర్శలు చేస్తున్నారని ఇది విమర్శలకు సమయం కాదని అందరూ కలిసి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.

## బాలల అభివృద్ధికి అంతా కృషి చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం : నేటి బాలలే రేపటి పౌరులు మరియు నాయకులు అని, వారి అభివృద్ధికి అంతా కృషి చేయాలని కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సామాజిక బాధ్యత విభాగపు డిప్యూటీ మేనేజర్ ఎస్.వెంకట రమణ అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- బాలలపై చేసే ఖర్చు దేశాభివృద్ధికి పెట్టే పెట్టుబడి అని అన్నారు. గ్రంథాలయాభివృద్ధికి కోరమాండల్ సామాజిక బాధ్యత క్రింద నిధులను వచ్చేలా చూస్తానని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడుతూ - బాలలంతా క్రమశిక్షణతో వేసవి శిబిరంలో పాల్గొనడం చాలా ఆనందించదగ్గ విషయం అని అన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను వాళ్లకు పరిచయం చేశారు. జాతీయ సేవా పథక వాలంటీర్ జ్యోతిర్మయి శారీరక వ్యాయామంపై, యోగపై బాలలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు.

## భక్తులకు అవసరమైన సేవలు కల్పించిన జీవీఎంసీ

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవములో పారిశుధ్యం నిర్వహణతో పాటు తాగునీరు సమృద్ధిగా ఏర్పాటుచేసి భక్తులకు అవసరమైన సేవలను జీవీఎంసీ అందించడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మరియు జీవీఎంసీ తాగునీటి విభాగం పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి పర్యవేక్షణలో పారిశుధ్యం పనులు మరియు తాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి పర్యవేక్షణలో సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, 1350 మంది పారిశుధ్య కార్మికులు నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించారని పేర్కొన్నారు. పారిశుధ్య పనులు గురు వారం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భక్తులకు అన్ని క్యూ లైన్ లోనూ ఇతర ప్రాంతాలలోనూ జీవీఎంసీ తాగునీటి విభాగం ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో డ్రెస్ కోడ్ తో కూడిన సిబ్బంది సమృద్ధిగా తాగునీరు భక్తులకు అందించారని తెలిపారు.

## లైన్స్ క్లబ్ హైస్కూల్‌కి మొక్కలు వితరణ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశాఖపట్నం పాండురంగా పురం లైన్స్ క్లబ్ వారు మొక్కలను అంద చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఆర్ కె .పట్నాయక్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మంత్రి విజయలక్ష్మి మాజీ ప్రెసిడెంట్ కంటి మహంతి వరలక్ష్మి 25 జామ, వేప, మామిడి ,నిమ్మ మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కె ఆర్ కె పట్నాయక్ మాట్లాడుతూ అనందపురం హైస్కూల్ పీఎం శ్రీ ఎంపిక కావడంతో క్రీడా మైదానంతో పాటు కిచెన్ గార్డెన్ కు నిధులు మంజూరయ్యాయని వీటితో క్రీడా మైదానం కిచెన్ గార్డెన్ ను తయారు చేశామని ఈ పరిసరాల్లో మొక్కలు నాటి సుందరీ వనంగా తీర్చిదిద్దడానికి మొక్కలు అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాలకు మొక్కలు అందించిన లైన్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. వేసవి కాలంలో కూడా మొక్కలు పెంచడానికి స్థానిక విద్యార్థులతో పాటు యువత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని దాతలు ఎవరైనా ఉంటే మరిన్ని మొక్కలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మాజీ ప్రెసిడెంట్ కంటి మహంతి వరలక్ష్మి,వడ్డే పద్మావతి ,క్లబ్ ప్రతినిధులు పాఠశాల పరిసరాల ఆవరణలో మొక్కలు నాటారు.

## చర్చి వద్ద భార్య, బిడ్డను వదిలి పరారైన భర్త

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి వేపగుంట సమీపంలోని వెంకట సాయి నగర్ కు చెందిన చెవిటి శివకుమార్ అనే వ్యక్తి ఈనెల 27న భార్య బిడ్డను చర్చి వద్ద వదిలి పరారైనాడు. ఆ తర్వాత ఫోన్ చేసిన స్పందించడం లేదని అతని భార్య కుమారి ఫిర్యాదు మేరకు పెందుర్తి సిఐ కెవి సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం హెచ్.సి బి. అప్పారావుకు అప్పగించారు. అయితే తండ్రికి ఫోన్ చేసి ఇంటికి రాను అని చెప్పినట్లు కుమారి తన ఫిర్యాదులో తెలియజేశారు. బంధువులు తెలిసిన వాళ్ళు ఇళ్లల్లో వెతికిన శివకుమార్ ఆచూకీ తెలియలేదని బాధితురాలు తెలిపారు. శివకుమార్ ఆచూకీ తెలిసినవారు పెందుర్తి పోలీసులకు సమాచారం అందించాలని హెడ్ కానిస్టేబుల్ అప్పారావు కోరారు.

## మేడే ఉత్సవాలకి సిద్ధమవుతున్న సిఐటియు కార్యకర్తలు

విశాలాంధ్ర - తగరపువలస : ప్రపంచ కార్మికులారా ఏకం కండోయ్ ఇంక్విలాబ్ జిందాబాద్ కార్మికులు వర్ధిల్లాలి మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి. అంటూ నినాదించడానికి సిద్ధపడుతున్న సిఐటియు కార్యకర్తల చిట్టివలస సిఐటియు ఆఫీసు వద్ద నాయకులు కార్యకర్తలు జెండాలు తోరణాలు అలంకరిస్తూ మేడే జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే ఘనంగా జరుపుకోవాలని అఖిల భారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆల్ ఇండియా కార్మిక సమ్మె ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మూర్తి రవ్వ నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు కోరారు బాబాజీ సూర్యనారాయణ ఆనందు నర్సింగరావు ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం...

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం : హోంమంత్రి వంగలపూడి అనిత..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలంలో గోడ కూలిన సంఘటనపై ఏపీ హోంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన అనంతరం హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యల్ని ఆమె ముమ్మరం చేశారు బుధవారం తెల్లవారుజామున మృతదేహాల్ని వెలికి తీసేందుకు మంత్రే స్వయంగా రంగంలోకి దిగారు. అంతేకాకుండా సమన్వయం చేస్తూ సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ వచ్చారు. ఆమె కూడా జిల్లా యంత్రాంగంతో కలిసి పనుల్ని స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించడం, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించడం వంటివి చేసి, బాధిత కుటుంబ సభ్యుల్లో ఆమె భరోసా నింపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఆదేశాలతో ఎప్పటికప్పుడు పనుల్ని వేగవంతం చేశారు. సీఎం టెలికాన్ఫరెన్స్‌లోనూ ఈ ఘటనపై అనిత పూర్తి వివరాలు తెలియజేశారు. సింహాచలం చందనోత్సవం బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. చందనోత్సవంలో గోడ కూలిన దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాల్ని బుధవారం హోంమంత్రి పరామర్శించారు. ఉదయం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దే ఉండి మృతుల కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఎట్టకేలకు మృతుల కుటుంబాల అంగీకారం మేరకు పోస్టుమార్టం జరిగేలా మార్గం సుగమం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనకు సంబంధించి మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్ట పరిహారం, ఒకరికి ప్రభుత్వం తరపున ఉద్యోగం ఇప్పిస్తామని ప్రకటించారు. వాస్తవానికి ఈ పరిహారం బుధవారమే చెల్లించేవారమని, అయితే జిల్లా కలెక్టర్, దేవదాయశాఖ కమిషనర్ చందనోత్సవం పనుల్లో తీరికలేకుండా నిమగ్నం కారణంగా వీలు కాలేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. చందనోత్సవంలో అధికార యంత్రాంగంతో కలిసి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటికే ముగ్గురితో త్రిసభ్య కమిటీ వేశామని, కమిటీ నివేదిక వచ్చాక ప్రమాదానికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. అదే విధంగా మృతదేహాల్ని తరలించేందుకు మహా ప్రస్థానం వాహనాల ఏర్పాట్లను ప్రభుత్వమే పర్యవేక్షిస్తోందన్నారు. కేజీహెచ్ మార్చురీ వద్ద మృతుల బంధువులను ఓదార్చి వారికి భరోసా కల్పించారు. కేజిహెచ్ మార్చురీ వద్దకు మంత్రులు నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, లోకం మాధవి, వివిఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, తదితరులు బాధితులకు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.


**VASTU HOUSING FINANCE**

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

**సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

| రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం. | సెక్షన్ 13(2) కింద నోటీసు తేదీ మరియు డిమాండ్ బకాయి | తనఖాపెట్టబడిన అస్తి యొక్క వివరాలు |
| --- | --- | --- |
| విజయ బాబు రౌతుల (రుణగ్రహీత), రాజేశ్వరి రౌతుల (సహ-రుణగ్రహీత), సోఫీ ఫిలిప్ రౌతుల (సహ-రుణగ్రహీత), ఈశ్వరరావు రౌతుల (సహ రుణగ్రహీత), సతీష్ రౌతుల (సహ-రుణగ్రహీత)<br>LP000000032998 & LP000000064844 | 24-మార్చి-25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 09-మార్చి-25 నాటికి రూ.810394/- & రూ. 220973/- | ఆంధ్ర ప్రదేశ్,530017, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్-రిజిస్ట్రేషన్ , గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో చినవాల్తేర్ గ్రామం, కాగితాలవారి వీధి, సర్వే నం.36 భాగం ద్వారా వ్యాపించియున్న పెదవాల్తేర్ ఏరియా వద్దనున్న డోర్ నం.4-23-4, అసెస్‌మెంట్ నం.32768 తో కూడిన 60.54 చదరపు గజాలు లేదా 50.617 చదరపు మీటర్ల కొలత స్థలం మొత్తంగా. హద్దులు: ఉత్తరం-దల్లి పైడితల్లి తాటాకు ఇల్లు, దక్షిణం-6అ॥ల దారి దాని తర్వాత కె.వెంకటరెడ్డి ఇల్లు, తూర్పు-పెదాంతియ కొండారెడ్డి ఇల్లు, పడమర: సిమెంటు రోడ్డు. |
| సోమేశ్వరరావు మల్లా (రుణగ్రహీత), సంధ్య మల్లా (సహ- రుణగ్రహీత)<br>HL000000085400 | 17-మార్చి-25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 15-మార్చి-25 నాటికి రూ.2116454/- | విశాఖపట్నం-531011,అచ్యుతాపురం మండలం, భోగాపురం గ్రామ పంచాయతీ పరిధిలు, భోగాపురం గ్రామ సర్వే నం.113, 114/1,2,3 115 ద్వారా వ్యాపించియున్న ప్లాట్ నం.32,33,34,41,42 మరియు ప్లాట్ నం.43 ఉత్తర భాగం అధారంగా ఎల్‌పి నం.19/2009/విలో పవన్ రెసిడెన్సీ యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 ఎస్ఎఫ్‌టి కారు పార్కింగ్, అన్ని ఉమ్మడి ప్రదేశాలు మరియు బాల్కనీలతో సహా 850 ఎస్ ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.402 తో కలిసి ఎసి. 13.57 సెంట్ల ఖాళీ స్థలం నుండి 1195.7 చదరపు గజాలు లేదా 999.60 చదరపు మీటర్ల కొలత మొత్తం అస్తి నుండి 29.8925 చదరపు గజాలు లేదా 24.994 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత అస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం-ప్లాట్ నం.40 మరియు 35లో అస్తి, దక్షిణం-ప్లాట్ నం.43లో దక్షిణ భాగం, ప్లాట్ నం.43 లో ఉత్తరభాగంలో సయ్యద్ మీర్‌కు చెందిన మిగిలిన భాగం, మరియు ప్లాట్ నం.31. తూర్పు-33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ హద్దులు: ఉత్తరం-ఉమ్మడి కారిడార్, దక్షిణం: సెట్‌బ్యాక్ ఖాళీ స్థలం, తూర్పు: సెట్‌బ్యాక్ ఖాళీ స్థలం. పడమర: ఓపెన్ టు స్కై. |

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన అస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన అస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 1.05.2025
ప్రదేశము: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

## సింహాచలం ఘటన బాధాకరం

### రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సింహాచలం దేవస్థానం వద్ద గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షత గాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఇటీవల తిరుపతి తొక్కిసలాట లో భక్తులు మృతి చెందిన ఘటన ను మరువక ముందే సింహాచలంలో ప్రమాదం జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తుం దన్నారు. ఇటువంటి ఘటనలు జరగ కుండా ఉండాలంటే ఆలయాల కార్యనిర్వాహణ అధికారులు పక్కా ప్రణాళిక తో చిత్తశుద్ధితో వ్యవహరించాలని గొల్ల బాబురావు పేర్కొన్నారు.

# చందనోత్సవం ఏర్పాట్లలో అధికారుల వైఫల్యమే....

**చందనోత్సవం ఏర్పాట్లలో విఫలమైన దేవస్థానం అధికారులు...**

**అడుగడుగునా ట్రాఫిక్‌కు అంతరాయం...**

**సామాన్యులకు దక్కని సౌకర్యాలు...**

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం** : ప్రభుత్వాలు మారిన సామాన్యులకు చోటు దక్కలేదు. ప్రముఖులు, విఐపిల పేరిట వారి బంధు వర్గానికి దేవస్థానం అధికారులు రెడ్ కార్పెట్ వేసి అంతరాలయ దర్శనాల సైతం చేయించారు. సింహాచలం అప్పన్న చందనోత్సవం ఉత్సవాలు చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. అందుకు తగ్గట్టు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేయకపోవడం తో పెద్ద ఎత్తున నష్టం సంభవించింది. సామాన్య భక్తులకు గంటల తరబడి నిరీక్షించినప్పటికీ నరక యాతన తప్పలేదు. పోలీసుల అత్యుత్సాహం తో సామాన్యులకు ఇక్కట్లు తప్పలేదు. అడుగడుగునా పోలీసులు సామాన్యులను అడ్డగించే పరిస్థితి నెలకొంది. పెద్దకారులలో జోరుగా వచ్చే ప్రజాప్రతినిధులు వారి బంధు వర్గానికి మాత్రం గేట్లు బార్లా తెరిచి ఆహ్వానం పలికిన అధికారుల వైఖరి పై భక్తులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లు చేయడంలో అధికారులు తీవ్రంగా విఫలమయ్యారు . నాసిరకం గోడ నిర్మాణం కారణంగా జరిగిన అపశ్రుతి తో ఏడుగురు నిండు ప్రాణాలు బలి తీసుకున్నాయి. మరోపక్క ఏర్పాట్లు సక్రమంగా చేయకపోవడం, టికెట్లు అమ్మకాలు కూడా సామాన్యులకు దక్కకపోవడం సింహాచలం దేవస్థానం అధికారులపై పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. మంగళవారం రాత్రి 10 గంటల నుంచి భక్తులు ఉచిత బస్సు ప్రయాణం కోసం సింహాచలం కొండ దిగువ ప్రాంతంలో వేలాది మంది బారులు తీరారు. తక్కువ ఫ్రీ బస్సులు పెట్టి భక్తుల కు అధికారులు

నరకయాతన చూపించారు. గంటల తరబడి బిఆర్టిస్ రోడ్డు ల్లో ట్రాఫిక్ జామ్ అయింది. బస్సు వస్తే పరుగో పరుగు నా బస్సు ల్లో కిక్కిరిసి ఎక్కవలసిన పరిస్థితి నెలకొంది. కొండ పైకి విచ్చలవిడిగా కారు పాస్ లు మంజూరు చేసిన అధికారుల తీరిపై సామాన్య భక్తులు తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పేరిట వారి బంధు వర్గానికి పెద్దపీట వేసి సామాన్యుల సేవలను మరిచిపోయారని మండిపడ్డారు. చందనోత్సవం వివిఐపీ లకే అన్నట్లుగా విధులు నిర్వహించిన అధికారుల తీరుపై అందరికీ ఆవేదన వ్యక్తం అయింది. సామాన్యుల కు తిప్పలు తప్పలేదు. చేసేది ఏమీ లేక మెట్లు మార్గంలోనే అనేకమంది రాకపోకలు సాగించాల్సి వచ్చింది. వృద్ధులు సైతం వర్షం పడిన మెట్లపై ప్రమాదకరమైన పరిస్థితుల మధ్య నడవాల్సిన పరిస్థితి నెలకొంది. సింహాచలం చందనోత్సవం కి మరోసారి అప్రతిష్ఠ తెచ్చి పెట్టారని అనేకమంది భక్తులు మండిపడ్డారు. సింహాచలం దేవస్థానం ఈవో సుబ్బారావు సమన్వయ లోపం సక్రమంగా లేకపోవడంతోనే సామాన్య భక్తులకు ఇక్కట్లు తప్ప లేదని అనేకమంది ఆరోపించారు.

## మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు

విశాలాంధ్ర - పెందుర్తి : మహిళల స్వయం అభివృద్ధి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఎన్డీఏ కూటమి నాయకులు బుధవారం ప్రారంభించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సూచనలతో జీవీఎంసీ 94 వ వార్డు వేపగుంట, పెందుర్తి మండలం సరిపల్లి, గుర్రంపాలెం గ్రామాలలో జీవీఎంసీ ఏపీడీవో చిరంజీవి, మాజీ జడ్పిటిసి సభ్యులు రెడ్డి నారాయణరావు, 94 వ వార్డు అధ్యక్షులు పిన్నింటి పార్వతి, గంట్ల దివాకర్, సరిపల్లి సర్పంచ్ గొర్లె రామకృష్ణ, ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, ముక్కు రవి సుందర్, గుర్రంపాలెం ఎంపీటీసీ గంగ్రెడ్డి మాలతీ నగేష్, సీనియర్ నాయకులు అక్కిరెడ్డి నరసింహమూర్తి , మోటూరు చైతన్య, లక్కీ గోవింద్ , హైమావతి సహా ఆయా గ్రామాల నాయకులు పాల్గొని కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీసీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో మహిళల అభివృద్ధి ధ్యేయంగా వారికి స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. మహిళలకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మెరుగు పరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలలో 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియజేసారు.

## సెబీ వద్ద డిఆర్ హెచ్పీ దాఖలు చేసిన అర్బన్ కంపెనీ లిమిటెడ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : వివిధ గృహ అందం వర్గాలలో నాణ్యమైన నడిచే సేవలు పరిష్కారాల కోసం సాంకేతిక ఆధారిత, పూర్తి స్టాక్ ఆన్‌లైన్ సేవల మార్కెట్‌ను నిర్వహిస్తున్న అర్బన్ కంపెనీ లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ యొక్క మార్కెట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసింది. భారతదేశం సెబీ వద్ద ప్రారంభ పబ్లిక్ సమర్పణల ద్వారా ఈక్విటీ షేర్ల ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ ఈక్విటీ షేర్ల యొక్క తాజా సంచికను కలిగి ఉంది, ఇది 90 4290 మిలియన్ (రూ. 429 కోట్లు) వాటాదారులను 7 14710 మిలియన్ (71 1471 కోట్లు) ("అమ్మకానికి ఆఫర్") వరకు సమగ్రంగా అమ్మడం ద్వారా అమ్మకం కోసం ఆఫర్ ఉంటుంది. అర్బన్ కంపెనీ లిమిటెడ్ సంస్థ యొక్క ప్రమోటర్లు గా అభిరాజ్ సింగ్ భల్ (ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్), రాఘవ్ చంద్ర (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ టెక్నాలజీ అండ్ ప్రొడక్ట్ ఆఫీసర్) మరియు వరుణ్ ఖైతాన్ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) లుగా ఉన్నారు. .డిసెంబర్ 31, 2024 తో ముగిసిన తొమ్మిది నెలల్లో, రెడ్సీర్ నివేదిక ప్రకారం, నికర లావాదేవీ విలువ ("ఎన్‌టివి") ఆధారంగా భారతదేశంలో పట్టణ సంస్థ భారతదేశంలో ప్రముఖ ఆన్‌లైన్ పూర్తి-స్టాక్ హెూమ్ మరియు బ్యూటీ సర్వీసెస్ ప్లాట్‌ఫామ్ ఈ సంస్థ భారతదేశం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ("యుఎఇ"), సింగపూర్ మరియు కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా ("కెఎస్ఎ") లోని 59 నగరాల్లో పనిచేస్తుంది, వీటిలో 48 నగరాలు భారతదేశంలో ఉన్నాయి, డిసెంబర్ 31, 2024 నాటికికంపెనీ ప్లాట్‌ఫాం వినియోగదారులను శుభ్రపరచడం, పెస్ట్ కంట్రోల్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వడ్రంగి, ఉపకరణాల సర్వీసింగ్ మరియు మరమ్మత్తు, పెయింటింగ్, చర్మ సంరక్షణ, జుట్టు వస్త్రధారణ మరియు మసాజ్ థెరపీతో సహా సేవలను సులభంగా ఆర్డర్ చేయడానికి అనుమతిస్తుంది.

## సింహాచలం మృతుల కుటుంబాలకు సీపీఐ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర - విశాఖ : సింహాచలం చందనోత్సవం విశాఖ ప్రజలకు విషాదాన్ని మిగి ల్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఆవేదన వ్యక్తం చేసారు. కూతురు లైన్లో గోడ కూలిన దుర్ఘటనలో ఏడుగురు మరణించారని, మధురవాడ 7వ వార్డు చంద్రంపాలెంకు చెందిన ఒకే కుటుంబంలో కొడుకు, కోడలు కోడలు తల్లి, కోడలు మేనత్త.. నలుగురు మరణించిన సంఘటన సాధించిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దుర్గటనలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టం పరిహారం ఇచ్చి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దుర్ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, అందుకు కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగర్తలు తీసుకోవాలని కోరారు.

## సీనియర్ సిటిజన్లకు ఐడి కార్డులు!

విశాలాంధ్ర - గాజువాక : జీవీఎంసీ 85వ వార్డు కొండయ్య వలస సచివాలయం పరిధిలో సీనియర్ సిటిజనులకు ఐడి కార్డులు మంజూరు చేశారు. ఆర్ఐ మడక పరమేష్, స్థానిక టిడిపి నాయకులు పర్యవేక్షణలో సీనియర్ సిటిజన్స్ కార్డులు పొందారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీనియర్ సిటిజన్స్ కి 60 సంవత్సరాలు దాటిన వారందరికీ స్థానిక సచివాలయంలో డిజిటల్ సీనియర్ సిటిజన్స్ కార్డ్స్ ఇస్తున్నారన్నారు. దీనిపై వారి బ్లడ్ గ్రూపు, మన దగ్గర వారి ఫోన్ నెంబరు ఇంకా సీనియర్ సిటిజన్లుకి ఏమైనా ఆపద వచ్చినట్టయితే పోలీసు వారికి 112 కి ఫోన్ చేసి రక్షణ పొందే అవకాశం ఉంది, వెంటనే వారు స్పందించి మనకు రక్షణ కల్పిస్తారు అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్ పై 25% రాయితీ ఇస్తారని, బస్సుల్లో సీనియర్ సిటిజన్స్ కి రెండు సీట్లు కేటాయింపు ఉంటుందని, రైల్వేలో రిజర్వేషన్ చేసుకున్నప్పుడు క్రింద సీటు ఇవ్వడం జరుగుతుందని ఆయన కార్డు ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ తక్కువగా వచ్చినప్పుడు వాటిని వెరిఫికేషన్ చేసుకొని అటువంటి వారికి వృద్ధాప్య ప్రభుత్వ పెన్షన్ తెల్ల రేషన్ కార్డు అందజేయవలసిందిగా ఇటీవల విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులు స్వామి కి ఓ వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అందుకు60 సంవత్సరాల దాటిన వారందరూ డిజిటల్ ఐడి కార్డులు తమ దగ్గర ఉన్న సచివాలయంలో తీసుకోవాల్సిందిగా బలిరెడ్డి కోరారు. టిడిపి నాయకులు డొక్కా రమేష్ బోండా ఈశ్వరరావు ఎం. నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలో ఒక ప్రముఖ బ్యాంక్ నేతృత్వంలోని ప్రైవేట్ సంస్థ కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) ను సెబీ వద్ద దాఖలు చేసింది. ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం కెనరా బ్యాంక్ హెచ్ఎస్‌బిసి ఇన్సూరెన్స్ (ఆసియా-పసిఫిక్) హెూల్డింగ్స్ లిమిటెడ్ సంస్థ యొక్క ప్రమోటర్లు కెనరా బ్యాంక్ 137,750,000 ఈక్విటీ షేర్లతో సహా 237,500,000 ఈక్విటీ షేర్ల ముఖ విలువ ఒక్కొక్కటితో విక్రయించడానికి ఆఫర్ ఉంది. హెచ్ఎస్‌బిసి ఇన్సూరెన్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ చేత 4,750,000 ఈక్విటీ షేర్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ 95,000,000 ఈక్విటీ షేర్లు. కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ భారతదేశంలో ఒక ప్రైవేట్ జీవిత బీమా సంస్థ మరియు దీనిని కెనరా బ్యాంక్ ప్రోత్సహిస్తుంది. భారతదేశంలో మొత్తం ఆస్తుల ద్వారా నాల్గవ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉంది. ఈక్విటీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలలో బిఎస్ఇ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఇ", మరియు బిఎస్ఇతో కలిసి "స్టాక్ ఎక్స్ఛేంజీలు") జాబితా చేయబడుతున్నాయి. ఎస్బిఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, బిఎన్‌పి పారిబాస్, హెచ్ఎస్‌బిసి సెక్యూరిటీస్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జెఎమ్ ఫైనాన్షియల్ లిమిటెడ్ మరియు మోటిలాలోస్వల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ ప్రధాన నిర్వాహకులాగా వ్యవహరిస్తున్నాయి

# సింహాచలం ప్రమాద ఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం : సీపీఎం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సింహాచలం చందనోత్సవం ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉపాధి కల్పించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం కేజీహెచ్ మార్చురి వద్ద మృతుల బంధువులను ఓదార్చి వారికి భరోసా కల్పించారు. తెల్లవారు జామున చందనోత్సవం సందర్భంగా 300రూ.ల క్యూలైన్లో వేచి ఉన్న భక్తులపై ఒక్కసారిగా ఇటీవల నిర్మాణం జరిగినటువంటి గోడ పడిపోయి అక్కడికక్కడే అక్కడికక్కడే ఏడుగురు మృతి చెందారు అనేకమంది గాయపడ్డారు. మృతిచెందిన మృతదేహాలను కేజీహెచ్ మార్చురీలో ఉంచారు. సిపిఎం ప జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు నాయకులు ఆర్ కేఎస్‌వి కుమార్, బి జగన్ , బి.వెంకటరావు, ఎం.సుబ్బారావు, కే చంద్ర శేఖర్ లు మార్చురీ వద్ద మృతదేహాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఒకే కుటుంబంలో నలుగురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ఇందులో భార్యా భర్తలు పిల్ల మహేష్, పిల్ల శైలజ సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వారి బంధువులు పైలా వెంకట రత్నం, గుజ్జారి మహాలక్ష్మి లతో పాటు స్టీల్ ప్లాంట్ పర్మినెంట్ ఉద్యోగి ఎడ్ల వెంకట్రావు ఎస్ఎంఎస్ డిపార్ట్మెంట్, అలాగే తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట కు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు , కొమ్ముపట్ల మణికంత ఈశ్వ రరావు ఉన్నారు. ఇటీవల నిర్మించినటువంటి గోడ అత్యంత లోప బూ యిష్టంగా ఉందన్నారు. చిన్నపాటి వర్షానికే గోడ కూలి పోయిందంటే ఇందులో ఎంత అవినీతి జరిగిందో అధికారులు ప్రభుత్వం పాత్ర ఎంత ఉందో అర్థం అవుతుంది అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబానికి కోటి రూపాయలు , ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఇటువంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం నిర్ల క్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇటువంటివి నిత్య కృత్యమయ్యా అన్నారు. మొన్న తిరుపతి ఘటన మరవకముందే సింహాచలంలో ఇటువంటి ఘటన జరగడం తిరుపతి ఘటన నుంచి ప్రభుత్వం ఏమాత్రం గుణపాఠం తీసుకోలేదని అర్థమవుతుందన్నారు. ఢిల్లీ రైల్వే స్టేషన్లోనూ, కుంభమేళాలోనూ తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం దీనికి అవసర మైనటువంటి పటిష్టమైనటువంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇవి పునరా వృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటివి పునరావడం కాకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని, ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సిపిఎం పార్టీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

## ఉద్యోగం ఆశ చూపి మోసగించిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉద్యోగం ఆశ చూపి యువకుడ్ని మోసగించి 24 లక్షలు దోచుకున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు పెందుర్తి సీఐ కెవి సతీష్ కుమార్ తెలియజేశారు. పురుషోత్తపురం గ్రామానికి చెందిన గొర్లె రవితేజ అనే వ్యక్తి, పెందుర్తి బీసీ కాలనీలో నివసించే సాగర్ అనే యువకుడికి బీహెచ్ఈఎల్‌లో ఇంజనీర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మకం పెంచి, దశలవారీగా 24 లక్షలు వసూలు చేశాడు. బాధితుని నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తూ, వసూలు చేసిన డబ్బును ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టి పూర్తిగా కోల్పోయినట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. సాగర్ తండ్రి అప్పారావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ విధించారని, నిందితున్ని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించినట్లు సీఐ తెలియజేశారు. ఇలాంటి మోసగాళ్ల నుండి అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఉద్యోగాలు ఇలాంటి ఎజెంట్ల ద్వారా అందవని, ఎవరైనా డబ్బు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఆశ చూపితే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. సందేహాస్పదంగా అనిపించే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు.

## కులగణనపై కేంద్రం నిర్ణయానికి విదసం హర్షం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కులగణనను వచ్చే జనాభా లెక్కలలోనే పొందు పరుస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ చేసిన ప్రకటన హర్షణీయం అని విదసం ( విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఎస్సీ, బీసీ సంఘాల వత్తిడి , స్థానిక కులగణనకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చొరవతో కేంద్రం దిగివచ్చి సూపర్ కేబినెట్ ఆమోదించడం శుభసూచకం అని వెంకట రావు తెలిపారు.. శాస్త్రీయంగా చేసే జనాభా లెక్కల్లోనే ఎస్సీ ఉప కులాల లెక్కలు కూడా తేలతాయి కాబట్టి ఉభయ రాష్ట్రాల్లో జారీ చేసిన వర్గీకరణ జీ ఓ స్థభ్దత లో పెట్టాలని డిమాండ్ చేశారు..

## నీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మున్సిపాలిటీలో ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, వార్డుల్లో ప్రజలకు సరిపడా నీటిని ట్యాకంర్ల ద్వారా అందివ్వడంలో యంత్రాంగం విఫలమౌతుందని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేసారు. మున్సిపల్ కమీసనర్ ఎన్. రమేష్ సమన్వయంతో ఛైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. గత సమావేశంలో వైస్ ఛైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి సభ్యత్వాన్ని రద్దు పరుస్తూ తీర్మానించాక ఇటీవల ఆమె అధికారులను కలిసి తన సభ్యత్వ అంశంపై తుది తీర్పు రానందున తనను సమావేశానికి అనుమతించాలని అభ్యర్ధన సమర్పించిన నేపధ్యంలో ఏ విధమైన ఇబ్బందులు కల్గకుండా పోలీస్ సహకారంతో సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మేల్యే డాక్టర్ బెందాళం అశోక్‌లు స్థానికంగా సమీక్షించి ఉద్దానం ప్రాజెక్టు ద్వారా నీటిని అందివ్వాలని సూచించినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు గేదెల శేఖర్, ఆశి లీలారాణి ఆవేదన వ్యక్తం చేసారు. మున్సిపాలిటీ యంత్రాంగం సిద్ధంగా ఉన్నా సంబంధిత శాఖ అధికారులు సానుకూలంగా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమీషనర్ వివరణ ఇచ్చారు.

## ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది

### జీవీఎంసీ అదనపు కమిషనర్ బి.వి.రమణమూర్తి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ బి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీలో వివిధ హెూదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఏడుగురు జీవీఎంసీ ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, డిపిఓ ఫణి రామ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజతో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ బి.వి. రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. పదవి విరమణ పొందిన తర్వాత ప్రతి ఒక్కరూ ఖాళీగా ఉండకుండా తమ ఆరోగ్యం కొరకు ఏదో పని కల్పించుకోవాలని సూచించారు.అనంతరం అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి జీవీఎంసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఉదయం నుండి రాత్రి వరకు రోడ్లపై, కార్యాలయాలలో పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని అటువంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారిని సగౌరవంగా జివిఎంసి గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. అలాగే మన కింద పని చేసే వారికి మీ సూచనలు సలహాలు అందించాలన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు 65 లక్షల 47 వేల 310 రూపాయల ప్రావిడెంట్ ను అందించారు.ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఏపిడబ్ల్యూఈఎంఎస్ మరియు జేమ్స్ జనరల్ సెక్రెటరీ ఏ అప్పలరాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పదవి విరమణ పొందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన గొయ్యి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : వై జంక్షన్ కూడలి నుంచి స్టీల్ ప్లాంట్ కు వెళ్ళే ప్రధాన దారిలోని దుర్గా నగర్ వద్ద రోడ్డు పై గొయ్యి ఏర్పడింది. ఏడాది కాలంగా ఇదే పరిస్థితి మరమ్మత్తు లు చేపట్టటం లేదు. ఈ రహదారిలో బారి వాహనాలు నిత్యం వెళు తుంటాయి. భారీ వాహనాల వల్ల గొయ్యి పెద్దది గా మారింది. గాజువాక నుంచి స్టీల్ ప్లాంట్ కు వెళ్ళే ఈ రహదారిలో భారీ వాహనాల తో కార్లు, ద్విచక్ర వాహనాలు వెళుతుంటాయి . నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి లో ఈ గొయ్యి ఉండటం తో వాహన చోదకులు ప్రమాద బారిన వడు తున్నారు. ఏడాది కాలంగా ఇదే పరిస్థితి అధికార యంత్రాంగం తక్షణమే గొయ్యిని పూడ్చి మరమ్మత్తు లు చేపట్టాలని సీపీఐ గాజువాక నియోజక వర్గ సమితి సభ్యులు జి.ఆనంద్ అధికారులకు విజ్ఞప్తి చేసారు.

## కళా సాహితి వారం రోజుల శిక్షణా శిబిరం ముగింపు

విశాలాంధ్ర - తగరపువలస : విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు నేర్పించడం ద్వారా విద్యార్థులలో మానసిక వికాసం కలుగుతుందని ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ ఎస్.వి.వి.ఎన్ బాబ్జీరావు పేర్కొన్నారు. కళా సాహితి వారం రోజుల పాటు నిర్వహించిన విద్యార్థుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి శిక్షణల వల్ల కొత్త విషయాలు నేర్చుకునే వీలు కలుగుతుందని అన్నారు. మరో అతిథి గా హాజరైన ప్రవచన కర్త రామకృష్ణానంద స్విర్గ శ్రీదేవి ఫౌండషన్ అధిపతి మాట్లాడుతూ విద్యాలయాల్లో చెప్పని విషయాలు 20 మంది నిపుణులతో విద్యార్థులకి చెప్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. కళా కార్యక్రమాలకు 5 వేలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు పి.రాజేంద్రప్రసాద్ వర్మ అధ్యక్షత వహించారు ప్రతి ఏటా ఇటువంటి శిక్షణ అందిస్తామని అన్నారు. కళాసాహితి కార్యక్రమాల నివేదికను ఎమ్.కోటయ్య వివరించారు.ఎమ్.లక్ష్మణరావు స్వాగతం పలికారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు పొందిన మైల పల్లి రిషిత శ్రీని అతిధులు సన్మా నించి మెమెంటో అందించారు. విద్యార్థులు కి ధ్రువపత్రాలను అతిధుల చేతుల మీదగా అందించారు. గౌరవాధ్యక్షులు ఆర్.పెద బాబు.సభ్యులు వెంకటేశ్వర దాసు.ఎ.కిషోర్. పొలిపల్లి శ్రీను. కాశ్య సన్నీ. జోగారవు సూర్య శ్రీను తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు

## రాజధాని నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర - తగరపువలస : అమరావతిలో రాజధాని నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో ఉండే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా వచ్చి యువత పాలిట బంగారు భవిష్యత్తుగా మారుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ స్థాయి రాజధాని రాష్ట్రంలో నిర్మాణం చేస్తామని చెప్పిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కళలు సాకారం అయ్యేవిధంగా కూటమి సర్కార్ వేరంగా పావులు కదుపుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం సహకారం మెండుగా లభిస్తున్న వేళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. అనుకున్నట్లు రాజధాని నిర్మాణం జరిగితే రాష్ట్రం భవిష్యత్తు మారుతుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు డోకా లేదని అన్నారు. ఒకవక్క కేంద్ర ప్రభుత్వం సాయం, మరోపక్క ప్రపంచ బ్యాంకు సాయంతో అమరావతిలో పనులు సరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అమరావతి నిర్మాణం పూర్తవగా ఇంకా 2 లక్షల కోట్ల విలువైన భూములు అందుబాటులో ఉంటాయని మరొక పదేళ్ల తర్వాత దాని రేట్లు విపరీతంగా పెరిగి సైబరాబాద్ కంటే గొప్ప ఆర్థిక వనరుగా అవతరిస్తుందని అన్నారు. భోగాపురం తరహా అంతర్జాతీయ విమానశ్రయం, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం, స్మార్ట్స్ ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణంతో అమరావతి గొప్ప రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. కొన్ని వందల పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుదుతున్న అమరావతి వేరంగా నిర్మాణం జరగాలని కోరుకుందామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని సర్వనాశనం చేశారని అన్నారు. అమరావతి రాజధాని రైతులు నిర్విరామంగా 1631 రోజులు పోరాటం చేశారని అన్నారు. న్యాయం వారిపక్క ఉంది కాబట్టి నేడు తల ఎత్తుకొని తిరుగుతున్నారని అన్నారు. దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనతగా వైసీపీ చరిత్రలో నిలిసిపోతుందని అన్నారు. కానీ నేడు కూటమి సర్కార్ ఏర్పాటు అయి మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతి ఊపిరి పీల్చుకుందని, అభివృద్ధికి చిరునామాగా, యువతకు బంగారు భవిష్యత్తుగా మారుతుందని గంటా నూకరాజు అన్నారు.

# మృతదేహాలను బంధువులకు అప్పగించిన అధికారులు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సింహాచలం చందనోత్సవం క్యూ లైన్ లో గోడ కూలి మరణించిన ఏడుగురు వ్యక్తుల మృతదేహాలను బుధవారం ఉదయం కే అంబులెన్స్ లో కేజీహెచ్ మార్చరేకి తరలించిన అధికారులు, బుధవారం సాయంత్రానికి వారి బంధువులకు పోస్టుమార్టం నిర్వహించి అప్పగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కేజీహెచ్ మార్చురి వద్ద విషాదఛాయలు అలకున్నాయి. బంధువుల అర్ధనాథాల మధ్య ఆ ప్రాంతం కన్నీటి సంద్రాన్ని తలపించింది. తమ కుటుంబ సభ్యులు పోగొట్టుకున్న బాధలో బంధువులు బోరున విలపించారు. ఓ దశలో మార్చురీ వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మృతుల కు నష్ట పరిహారం కోటి రూపాయలు ఇవ్వాలని బంధు వులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో మృతి చెందిన ఎడ్ల వెంకట్రావు (48), దుర్గా స్వామి నాయుడు (32), మణికంత (28), పిల్ల ఉమామహేశ్వరరావు (30), పిల్ల శైలజ (26) వెంకటరత్నం (50) గుజ్జరి మహాలక్ష్మి (55)గా గుర్తించారు. మరోవక్క ఆసుపత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందిస్తున్నారు. వారిని పేద రాజకీయ పార్టీల నేతలు పరామర్శలు చేశారు.